**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేదీ : 05 జూలై, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : విజయనగరం జిల్లా బలజిపేట మండలం పెదపెంకి గ్రామం, పరిసర గ్రామాల్లో ఫైలేరియా బాధిత ప్రజలకు ప్రభుత్వం తక్షణమే ఆరోగ్య సేవలను అందించాలని కోరుతూ...**

ఫైలేరియా విస్తరిస్తుందని తెలిసి పెదపెంకి గ్రామాన్ని నేను, నా సహచరుడు యం.కృష్ణమూర్తి స్వయంగా సందర్శించాము. విజయనగరం జిల్లా బిలిజిపేట మండలం, పెదపెంకి గ్రామ జనాభా 10 వేలు. గత 20 ఏళ్ళుగా ఈ గ్రామ ప్రజలు ఫైలేరియా వ్యాధితో బాధపడుతున్నారు. గ్రామంలో మురుగునీరు పోయే విధంగా కాలువలు లేవు. పైగా మురుగు కాల్వలు లోతుగా వుండి మురుగు నీరు నిల్వ ఉండిపోతోంది. దీనితో ఫైలేరియా పెరిగిపోయిందని ప్రజలు చెప్పారు. నేడు గ్రామంలో దాదాపు 1000 మంది వరకు ఫైలేరియా రోగంతో ప్రజలు బాధపడుతున్నట్లు స్థానికులు కొందరు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే సర్వే చేయించి పరిస్థితిని అంచనా వేయాలని కోరుతున్నాం.

ఈగ్రామంలోనేగాక పరిసర రెండు మూడు గ్రామాల్లో కూడా ఇప్పుడు ఫైలేరియా పెరుగుతున్నట్లు స్థానికులు చెప్పారు. కనుక ప్రభుత్వం పరిస్థితి చేయిదాటిపోకముందే పరిశోధనను చేపట్టాలని కోరుతున్నాము.

**(1)** వైద్య సేవలు అందించడానికి వెంటనే ప్రభుత్వం వైద్య బృందాన్ని శాశ్వత ప్రాతిపదికన గ్రామంలోకి పంపించాలి.

**(2)** సరైన వైద్య సేవలు అందక రోగ పీడుతులుగా ఉన్న వారికి (కొంత ఆర్థిక సహాయం) పెన్షన్ అందించాలి.

**(3)** గ్రామంలో డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపర్చి – గ్రామం నుండి వెలుపలకు మురుగును పంపి శుద్ధి చేసి వదిలే ఏర్పాటు చేయాలి.

**(4)** ప్రజల సహకారం పొందడానికి గ్రామంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో జిల్లా స్థాయి అధికారుల సమావేశం జరపాలి.

**(5)** ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో ఇప్పుడు జరిగే సహాయక చర్యలకు ప్రభుత్వం మందులు ఏర్పాటు చేయాలి.

అభివందనములతో...

**(పేనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి